# నేను—జొన్నరొట్టె

శ్రీ వాసుదేవరావు గారు

ఓపదమునొకనాడు నాకు జొన్నరొట్టెపైన మనసు పారింది. రోజూ గోధుమ రొట్టెలు తినేవాణ్ణి. ఆనాడు—అదేమోగాని—జొన్నరొట్టె తిన మనసు పుట్టింది. అప్పుడే "మనూ, జొన్న రొట్టె కాల్చి పెట్టు" అన్నాను. మను ఆశ్చర్యంతో నా మొగంకేసి చూచింది. చిరునవ్వు నవ్వింది. ఆనవ్వులో భావ మేమిటో నాకు తెలియలేదు. కాని నాకూ నవ్వు వచ్చింది—నవ్వాను. మళ్ళీ అడిగినాను. "ఆ,రే" వన్నది మను. నాకు మహానంద మయింది. మనసు చల్లబడ్డది. ఆరోజు గడిచింది. మరుచటి నాడు ఫలాహారం పళ్లెం నాముందు పెట్టింది మను. జొన్నరొట్టె వచ్చిందను కున్నాను. సంతోషం పట్టలేక పోయినాను. ఆత్రం ఆత్రంతోటి ఒక్క పెద్దముక్క తుంచి నోట్లో తురుము కున్నాను. మను చిరునవ్వు మొగంతో—ఓరచూపుతో—చూస్తుంది. అయింది! ఆశాభంగమయింది! మొగం చిట్లించుకొన్నాను. నాకు మహాకోపం వచ్చింది. "మనూ! జొన్న రొట్టె కాల్చలేదేమి?" అన్నాను. అప్పటి నాకంఠస్వరం మను పూర్వం యెప్పుడూ విని వుండలేదు. మనూ ముఖం చిన్నబోయింది! చిరునవ్వు మాయ మయింది! కంటనీరు గిర్రున తిరిగింది—తల వాల్చింది! నాకు జాలి పుట్టింది.

"మరచిపోయినావా?" అన్నాను జాలితో.

"రే"వన్నది మెల్లగ.

"సరే" అన్నాను.

రేపు తెల్లవారింది. ఫలాహారం పళ్లెంవచ్చింది. కాని, నా జొన్న రొట్టె రాలేదు—ఎప్పటి గోధుమ రొట్టె! కాని, నాకు కోపం రాలేదు. అయినా "చేయలేదే?" మనిఅడిగినాను. తిరిగీ 'రే'వన్నది మృదువుగ! 'తప్పవ'ద్దన్నాను 'లే'దన్నది. ఈప్రకారంగా నేను రోజూ అడగడంతో, మను 'రే'వనడంతో కొంతకాలం గడిచింది. నాకు విసుకు పుట్టింది. అడగటమే మానుకున్నాను. కోర్కె మనస్సులో కోర్కెగానే ఉండిపోయింది. సరేకదా, నేనడుగలేదని తానైనా జ్ఞాపకంతో వండి పెట్టిందా? ఒట్టు—పెద్ద ఒట్టుసుమండీ! ఆమాటే లేదు. మరచిపోయినాననుకుందో—మోటుఫలాహారమనుకుందో—మనకు తగింది కాదనుకుందో—చేతకాదో—ఏమో—ఏమనుకున్నదో! ఒక్కనాడైనా నాకోర్కె తీర్చిందకాదు!

నెలరోజులు గడచినవి. ఒకనాడు నేనాఫీసులో నుంచి సాయంత్రం ఇంటికొచ్చాను. డ్రెస్సు తీశాను. చేతులు కాళ్లు మొగం శుభ్రముగా చన్నీటిలో కడు



"మా సరస్వతి పిల్లవాడికి పుట్టినరోజు పండగలు-నిందుకు పిలిచి వెళ్లింది" అన్నదిమను.

కున్నాను ఈ జీఛేయిర్‌లో పడ్డాను. అంతలో ఒక కప్పులో "హాట్ టీ" తెచ్చియిచ్చింది మను. ఒక్క గుక్కన గొంతుకలో పోసుకున్నాను. అదికాస్తా కడుపులోకి పోవడంతోటే శరీరం చల్లబడ్డది. ఆయాసమంతా తీరిపోయింది. మను నాదగ్గరే యింకొక కుర్చీలో కూర్చున్నది. మామూలుప్రకారంగా నేను కబుర్లను ప్రారంభించినాను. చెప్ప మరచినాను. అప్పుడు మామూలుగానే మాకుర్చీలు ఆరుబయలు, పూలచెట్లనడుమ ఉన్నవి. అప్పుడే పూచిన పూలవాసన పిల్లగాలి తెచ్చి మామీద చల్లింది. మే మాసువాసనను ఆమోదిస్తూ ఖులాసాగా ఉన్నాము. ఆమాటా యీమాటా చెప్పుతూ "మాసరస్వతి పిల్లవాడికి పుట్టినరోజు పండగట. విందుకు పిలిచివెళ్లింది" అన్నది మను.

"ఎవరిని?" అన్నాను నేను.

"నన్నే" అన్నది.

"ఎప్పుడు వచ్చింది?"

"ఇందాక!"

"విందెప్పుడు?"

"రే" పన్నది మను.

విందు పేరెత్తగానే, యిన్నాళ్లనుంచి లోలోపలనే అణిగివున్న నాకోర్కె తిరిగి మొలకెత్తింది. జొన్నరొట్టె జ్ఞాపకం వచ్చింది. అదీ యీసమయానికే! రేపాదివారం. సెలవు! అదీ నాఅదృష్టమే; అనుకొన్నాను. నాకొక ఆలోచన తోచింది. "నాకోర్కె తీరేరోజు వచ్చింది కాబట్టే అన్నీ కలిసి వచ్చినవి" అనుకొన్నాను. ఇవన్నీ ఒక్క నిమిషమే నామనసులో ఉన్నవి. ఈ నిమిషకాలం నేను పరధ్యానంతోటి—పరధ్యానమేమిటి?—జొన్నరొట్టెమీద ధ్యానంతోటి—ఆలోచిస్తూన్నాను. జొన్నరొట్టెమీద కోర్కె. రేపుఆదివారం—కోర్టుకు సెలవు!—మనూకు విందు! నాకుమాత్రమెందుకు విందు కాకూడదు? ఆలోచించాను. మను రేపు భోజనానికి పోయిన వెంటనే నాకోరినన్ని—స్వయంగా కాల్చి—కడుపార—కోర్కెతీర—వేవిళ్లు తీరగా—కాల్చి తిందామనుకున్నాను.

ఈరీతిగా ఆలోచిస్తూన్నాను. నా మొగంమీద ఏమికనబడ్డదోగాని,- "పరధ్యానంతో ఉన్నారేమి? మిమ్మున్ను గూడా పిలవలేదనేనా?" అన్నది మను.

"ఏబ్బే! అదికాదు—"అని నేనంటూవుండగా నామాట కడ్డుతగిలి "నేను వండిపెట్టక పోతాననేనా?" అన్నది నవ్వుతూ.

"అబ్బే! అదీకాదు. దైవచిత్రాని కాశ్చర్యం వేసింది. అన్నీ కలిసి వచ్చినందుకు—"

ఆశ్చర్య మెందుకు! దైవచిత్రమేమిటి? నాకర్థం కావడం లే" దన్నది మను.

"మన నాగేశంగారింట్లో ఏదో—ఏదో—చెప్పడం సరిగా వినబడలేదు—ఏదోపండగట. భోజనానికి నన్ను పిలిచాడు" అన్నాను నేను.

"మరి యిందులో చిత్రమేమిటి?" అన్నదిమారాణి.

"కాదామరి! రేపటిరోజు నీకూ విందు—నాకూ విందు! ఆదివారం—సెలవు! చిత్రంకాదా?"

"అయితే, రేపు వండిపెట్టే బాధ నాకు తప్పిందన్నమాట!" అన్నది మారాణి నవ్వుతూ.

నే 'నా' నన్నాను.

సరిపోయింది. అంతలో భోజనానికి వేళయింది లేనండని సూచించడానికి కాబోలు, మాగడియారం తొమ్మిది గంటలు కొట్టింది. మారాణి లెక్క పెట్టింది.

ఆరాత్రి గడిచింది!

ఆదివారం తెల్లవారింది. ఎప్పటికంటే కొంచెం ముందుగానే "కాఫీ" సమారాధన అయింది; ఇంక విందుకు వెళ్లే హడావిడి! అది కట్టుదునా—యిది కట్టుదునా— అది తొడుగుదునా—యిది తొడుగుదునా! అయింది. సింగారించుకోవడంలో—జడ అల్లుకోవడంలో—కస్తూరిబొట్టు దిద్దుకోవడంలో—చీర కుచ్చిళ్లు సద్దుకోవడంలో—పైట సవరించుకోవడంలో—ఉన్న తళుకు బెళుకులు రెంటినీ చేతులకూ—మెడకూ—నడుముకూ—కాళ్లకూ — తగిలించుకోవడంలో — అద్దం చూసి మురియడంలో—కులుకులో—ఇంకా అందులో—యిందులో—పది గంటలైంది. ఇంతలోనె బండి వచ్చి వాకిట నిలిచింది.

"మనోహరీ!" అని పిలుపు వినబడ్డది.

"ఆ. రా." అన్నది మనోహరి.

సరస్వతి లోపలికి వచ్చింది. నేను పేపరుచదువుట మాని మను ఉన్నగదిలోకి సిగరెట్టు కాలుస్తు వెళ్లాను.

ఇదో—సానుభూతి సహోదర మాత్రి ద్ధం దొరుకు నిశ్చింది. కాని అంతా సవాసనతో నీ యా, మా యిస్తుంది. కా త్తీకాక క్షీరోలా సహకా సేవా వాంగ. అందులోకి నా దానురుంటుంది. చూశాను.

కలుపులు బిగాయించాను. గొళ్లెంపెట్టాను. ఎవరూ లోపలికి రాకుండా బంధించుకున్నాను. వస్త్రతీసేశాను. రోజంతి రాన నమనమున నోసుకున్నాను. వంటయింట్లో ప్రవేశించాను.



సరస్వతి లోపలికి వచ్చింది. నేను . . గదిలోనికి గబగబా కాలుస్తూ వెళ్లాను

నా సర్వస్వం . నా స్వగా. ంం ంచింంగారు— ఇంత ంరింరం ంం ం? స్త్రీ జాతికా! ని నా మనస జవాబి ం

ట్లా స్టే ం ( ) సా సింగారం అంతా ముని ని యు పు ను.

ముదిము నవ్వులతో నన్ను ప్రో త్సాహించి. ఆ పాటున న్న తో “ నేనిప్పుడే ఏ మన్నాను” నేనా? నే ంపై గా నుని న్య్వానికి బ లుగా రల నానా. మరల నవ్వింది కేకస మాత్రం అర్థము నాకు సైన. “ ాయి వస్తునా? సెలవా!” అని కాలు నా నే నారి నవ్వారు. సరస్వతీ, వనో హా, ంగి నుకొ న్నాను. బంది క్కి ం. నేను వల వాకి స్తే లు మవ్వ్వున మను తిరి వచ్చింది. నే సన్నాను బండి ల్లి పోయింది. కని ంనంతి దూర ం నే మొక రి నొకరము నవ్వుకొంటున్నాము. గుండి చాలాదూరం వెళ్లి పోయింది. హరుగు ప్పి. నే నింట్లో కెళ్లాను.

ప్పకిం కిరోసం సి ప్రారంభించాను. వారంతగ అన్ని ంపాను. ్దె ంలో—త్తలగా —కుంపాలో — తెబ్బ — పెప్పెలో—అం సులో — యింగలో — అన్ని టితో శికాను అన్ని కకాలపింకే — శెనగకింది — అప్పడాల ం — య్యప్పంది — పెసరపిం డి(సంగుడి) — అన్నీ మన్నవి — గోగు కూరంది వెల్లా దొరుకుంది. కాని, స్పురించే మాత్రం లేదు. ఆలోచించాను. జ్ఞాపకం వచ్చింది . న్నలే తే లేదు. ంది పెక్కిరేవే సరుకున్నారికి కొర్కి జల యింది— ంం కొకింది. ఇని విధాల ప్రయత్నిం చాను. ఇక నెక్కి వ్వేమా! కారు—కొబ్బరాకు న్న గ్గె కాల్చవలసిందే! కడుపార తినవలసిందే! ప్పగా! ని నిశ్చయించుకున్నాను. వస్త్ర గంకిం కొన్నాను. బాజారు నో పట్టాను. న్నలు కొన్నాను. ఏంటి! రూపాయికా రెండు నూపా యిగలకా! నావంటి వాడు బాజారు గాయి— న్నలు కొనడం రూపాయకా! నావంటికి కాదూ! అయిగు నూపాయిగాలకు కొన్నాను. కింకైనా కే త పట్టుకొని సహా నసంతో ఇంటికి వచ్చాను. నాలా కాలం నుంచి న్న సిగ కోక్కి నేనిక్క కింది కనా, నుకొని సహోత్సాహమునులో న న్నే నేను మరచి పోయినాను! మాంకి— న్నలు తెర్చి యేమి ంంంలో కింకే విసర మ్మా! ఇంట్లో వినిగే వారెవరు! అడి నే నే చేయాలెనా? అలస్యం కాకూడా? మళ్లీ ఆ గిన్నె న్ని కనే అన్నెలన్నీ పట్టుకొని, తిరిగి బాజారులో పడ్డాను. పింపి విసరే

వాళ్ల దగ్గిరకివెళ్లాను. దగ్గరేకూర్చుండి పిండి విసరించుకొన్నాను. ఆ(౦ మరి! పిండి పట్టించుకొని యింటికి వచ్చాను.

తలుపులు బిగించాను. యథాప్రకారం వంట యింట్లో ప్రవేశించాను—ఏలాగనుకొన్నారు? బుఋ పట్టని యింట్లో వలుడు లాగ—విరాట్రాజింట్లో భీముడు లాగ!

ఒక పెద్ద పళ్లెంలో పిండి పోశాను. ఇంక నీళ్లు పోయాలె. ఇక్కడ గొంతు పట్టుకుంది ఉడుకునీళ్లు పోయాల్నా, చన్నీళ్లా? ఆలోచనలో దిగాను. ఏమీ తోచదు. గోధుమ పిండిలో ఉడుకు నీళ్లు కలుపుతారు—జొన్నపిండిలో కలిపే దేనీళ్లు? ఉడుకునీళ్లా, చన్నీళ్లా ఛీఛీ! ఈయాడు వారి కిదియేమి వెట్టోగాని వాళ్లు చేసే పనులు మనకు కొంచెం గూడ తెలియనీయరు. ఎందులో ఏదీ, యెంత—కలపాల్నో, చెప్పరుకదా! వాళ్ల పుట్టి యేమి మునుగుతుందో! తెలిపితే మేము నేర్చుక పోతామనో—నేర్చుకుంటె తమతో మాకు అవసరముండదనో—ఏమోమరి! వాళ్ల పనుల్లో మనము జోక్యం కలిగించుకోవడం వాళ్లకేమాత్రం గిట్టదు—ఓర్చలేరు! ఆఁ, జోక్యం కలిగించుకోవడ మంటే జ్ఞాపకం వచ్చింది. అందుకు రెండుమూడు నిదర్శనాలు నాస్వానుభవము సుమండీ—చెప్పి మరి జొన్నపిండికి వద్దాము.

ఒకనాడు—ఆదివార మని జ్ఞాపకం—మను వంట చేస్తూంది. నేనింట్లోనే వున్నాను. పేపరు చదివి ముగించాను. ఏమీ తోచలేదు. సిగరెట్టు కాలుస్తూ, వంటయింట్లోకి వెళ్లాను. "వంట అయిందా" అన్నాను. అయిదునిమిషా"లాగాలె,"నన్నది మను; కూర్చున్నాను. ఆపక్కనే ఆలూదుంపలు—కత్తిపీట—ఉన్నవి. నా చేతు లూరుకోక, దుంపలు కూరకు తరుగు దామని కత్తిపీట మీద కూర్చున్నాను. నాలుగు గడ్డలు తరిగినాను. అంతవరకు మను నావైపు చూడలేదు. ఇప్పుడు చూచింది. చిరునవ్వుతో "నేను తరుక్కోలేనా యేమిటి? ఊరుకోలేరూ? పేపరు చదువుకోరాదా? ఆడవాళ్లలాగ కూరలు తరగడం యేమిటి?" అని నన్నన్నది. నేను చేతిలోని పని మాన లేదు మరికొన్ని తరిగినాను. తిరిగి "కూరకు నేను తరుగుతా నీలాతెండి; చేతకాని పనుల్లోకి మొగవాళ్లు రావడ మెందుకు?" అన్నది నవ్వుతూ.

"చేతకాని పనేనా—నీవుద్దేశం!"అన్నాను కోపంతో. "అన్నీ నేనే తరుగుతాను ఇక నాలుగో అయిదో ఉన్నవి. అవీ తరిగినతరువాత చూసుకుంటే నా చేతవునో కాదో!" అన్నాను.

తరుగుతూన్నాను. ఏమోగాని ముక్కుతుంది—సణుక్కుంది—అందులోనుగన్నతుంది. నాకీలాంటి ప్రణయ కలహమంటే—ప్రణయకోపమంటే—చాలాప్రీతి—ఏదోఒకటి చేస్తూ దేవాణ్ణి—అందుగో—నిజానికేమిగాని—మా రాణి—మామనోహ—ముక్కోపి—మాటిమాటికీ అలిగేది.అలక తెప్పించడంలో—తీర్చడంలో—నాకూ తమాషాగానే ఉండేది.పోనిండి—రెండుదుంపలు తరిగాను. మూడోగడ్డ ముక్కకు ఎర్రని రంగు కనబడ్డది. 'ఏమా?'అని చూచాను. నావేలులోనుంచి నెత్తురు జొటజొటకారుతుంది. చూచింది మను!"అమ్మయ్యో, వేలు తరుక్కొన్నా రే!" అన్నది. గాభరాతో. గడ్డపేలిక నీళ్లలో తడిపి వేలికి చుట్టింది. ఊరికే చుట్టిందా? "వద్దంటే విన్నారుకారు! ఆడంగులపనుల్లో రావడమెందుకు? కూర తరగడ మెందుకు? కత్తిపీటతో పనికాదా? వేలు తరుక్కోవడ మెందుకు?" అని మెల్లగ మందలించింది. నేను నీశాపమే యింత చేసిందన్నాను. "నేను శాపం పెట్టానా?" అన్నది. "గాణిగావే—ఏదో మంత్రించా"వన్నాను. వచ్చింది కోపం—తీర్చక పోతానా?తీర్చాను. సరిపోయింది.

మరోటి:—ఒకరోజున ఇంట్లో కూర్చుండి యేదో రాస్తున్నాను. తలపైకెత్తి ఆలోచిస్తున్నాను. పటాల వంక దృష్టి పోయింది. పటాలు మసకగా కనబడ్డవి. ఏమిటా అని చూశాను. దుమ్ము పడింది. రోజూ తుడిచే అలవాటు. ఈరోజున ఎందుకు తుడవలేదో—ఏమి పని మీద వున్నదో—తుడవలేదు. పోనీ—నేనే తుడుద్దామనుకొన్నాను. మను వంట చేస్తూంది. నేనే తుడుద్దామనుకొన్నాను బల్ల మీా దెక్కి తుడిచాను. రెండు పటాలు తుడిచాను. మూడో పటం తుడుస్తూన్నాను. ఇంతలో నేమైందో, ఆపటం గోడమీాదుంచి జారి నేల మీాద పడ్డది. అద్దం పగిలి ముక్కలు ముక్కలైంది. చెదరిన పెంకు తేయదామని దిగాను. ఆదే ప్రత్యక్షం మా రాణీగారు! అద్దంపగిలిన చప్పుడువిన్నది కాబోలు!

వంటమాని వచ్చింది! నేను పగిలిన పెంకు ఏరబోయినాను. అంతలో "ఆఁ! చేతుల్లో గుచ్చుకుంటాయేమో! ఎందుకంత తొందర? ఇంట్లో వున్నారుకదా—త్వరగా వంటచేసిపెట్టి, మధ్యాహ్నం నుంచి తుడుద్దామనుకున్నాను! మగాళ్ల పనులింతే! ఆడాళ్ల పనుల్లోకి రావడం నాకేమీ బాగుపడ లేదమ్మా!" అని కసిరింది. ఆకసురులో కూడా ప్రేమామృతం మొలుకుతుంది!

ఇంకొకటి:— సెలవుదినము. శరీరమంతా చెమట పట్టింది. తొరగా స్నానం చేతామని నీళ్లగదిలోకి వెళ్లాను. నీళ్లుతోడి వుంచలేదు. మను పోయి చెంత వున్నది. ఆవిడకు తెలీకుండానే స్నానం చేసి, భోజనానికి తీర్చ పెడదామనుకున్నాను—తమాషాకే! కాగులో నీరు మసలిపోతుంది. నాలుగుచెంబులు తోడాను. చెంబు కాగులో ముంచా. తీసేటప్పుడు చెంబు కొంచెం మద్దు పడ్డదికాబోలు! రాలేదు పట్టిలాగాను. కాగు గడగడ వణికింది—వరిగింది—కింద బోర్లపడ్డది. మసిలే నీళ్లంతా నాకాళ్లమీదనే. బొబ్బలెక్కినవి. అంతలోనే ప్రత్యక్షం మామహారాణి! తటాలున లోనికికెళ్లింది. కొబ్బెరచమురు సీసాపట్టుకొనివచ్చి, నూనె నాకాళ్లకు రాచింది. డాక్టరుగారిని పిలిపించింది. మరేం. పదేనురోజులవరకు "లీవు ఆన్ మెడికల్ సర్టిఫికేట్" దొరికింది.

చెప్పవలెనంటే యీలాంటివింకా ఉన్నవి. ఇవన్నీయెందుకు వచ్చినవో చెపుమా! ఆఁ—మరిచాను. ఇంతకూ చెప్పవచ్చిందేమిటంటే, ఆడవాళ్లకు వాళ్ల పనుల్లో మనము కలిగించుకోవడం గిట్టదు. ఇంట్లో పనులన్నీ వాళ్లదే "సర్వస్వామ్య సంకలితం" నిజమే! పురుషుల బతుకంతయు వాళ్లచేతుల్లోనే ఉన్నది! కదా! అదేవారికి అహంభావం.

కాని, యిదెక్కడి న్యాయమో, వినండి—మాపనుల్లో—మావ్యవహారాల్లో—వారు వేలు పెట్టవచ్చునట! ఇందు కొక్కటే నిదర్శన మిస్తాను.

నాకు కథలు వ్రాయడమంటే చాలాప్రీతి. అప్పుడప్పుడూ తమాషాకథలు వ్రాసి మాసపత్రికల కంపేవాణ్ణి. ఒకప్పుడు ఒకకథ వ్రాస్తూన్నాను. అందులో భార్యాభర్తల సంభాషణ వచ్చింది. భర్త ప్రశ్న వ్రాసినాను. అది చిక్కుప్రశ్న. తగిన జబాబుకోసం తంటాలు పడ్డాను. తోచలేదు. ఎంతో సేపాలోచించాను—మెదడుకు వేడెక్కింది. తలనొచ్చింది. విసికినాను. రేపు వ్రాయవచ్చునని కాగితమట్టె బల్లమీద పడేసి తోటలోకి చల్లగాలిలోకి వెళ్లాను. కాని, భర్తప్రశ్నకు జబాబు మనసులోనే వెదకుతున్నాను. సిగరెట్టుమీద సిగరెట్టు కాల్చినాను. పొగ సుడిగాలివలె మేఘమార్గంలో కలిసిపోయింది. జబాబు దొరకలేదు. ఈవిధంగా అయిదారు సిగరెట్లు కాల్చేటప్పటికి బుర్రసాఫయింది. జబాబు దొరికింది. ఆలస్యం చేస్తే మళ్లీ పోతుందేమో అనుకొని తొరతొరగా యింట్లోకివచ్చాను. బల్ల చెంతకువెళ్లాను. కలంచేతపట్టాను. వ్రాయబోయినాను. అదే—ఆశ్చర్యం అక్కడ జబాబున్నది. నాకు కోపంవచ్చింది! నేలతన్నాను. ఎవరు రాశారో అనుకొన్నాను. అక్షరాలు ముత్యాలవలె సుందరంగా, స్పష్టంగా ఉన్నవి—పోల్చుకున్నాను! ఈయధికప్రసంగ మెందుకు? మా వ్యవహారాల్లో వేలుపెట్టడ మెందుకు? అయినా యేమి వ్రాసిందో చూదామని చదివాను. నాకోపమంతా మాయమైపోయింది! కౌతుకంపుట్టింది! నాభావం వేరే—ఇందులో ఉన్న భావంవేరే—అయినా యిదేబాగుంది! సంతోషించాను. ఆచిక్కు ప్రశ్నకు ఈచతురమైన జబాబుకూ సమ్మ సరిపోయింది! అదే అంటారే! ఆడవారి మనసు ఆడవారికే తెలియాలెనని! నిజమే! ఇంతకూ ఆరాసిన వారెవరో చెప్పలేదని మీకు కోపంవస్తుందేమో! చెప్తాను సంశయం తీరుతుంది. మా మ—నో—హ—రి!

పోనీలెండి. పెడతోవను బడ్డాము. ఇంకనైనా మన జొన్నరొట్టెకు వద్దాము.

జొన్నపిండిలో వేడినీళ్లు పోయాల్నా—చన్నీళ్లు పోయాల్నా! ఆలోచించాను—ఆలోచించాను—ఇంకా ఆలోచించాను. కడకేదో ఒకనీరు పోద్దామనుకొని, చెంబెడు చన్నీళ్లు అందులో కుమ్మరించాను. పిండి కలిపాను. నాకు నవ్వువచ్చింది—కోపమూ వచ్చింది! పిండి పలచబడ్డది. జావయింది! ఏంచేయాలె? నా తెలివికి సంతోషించాల్నా; కాక, యీలాంటిపనులు నాకునేర్పనందుకు మాతలిదండ్రులపై కోప్పడాల్నా? పోయిన తలిదండ్రులమీద కోప్పడి యేమి లాభం? ఉన్న మనూ[illegible] కోప్పడాలె. గాని, మనుఏది? విందుకు పోయింది! ఆలోచించాను. ఇంకకొంత పిండిపోశాను. కలిపాను. పెద్దముద్దయింది—బండలాగ గట్టిపడింది, నీళ్లుపోశాను పల

చబడ్డది. ఈవిధంగా గట్టిపారినప్పుడు నీళ్లుపోయడమూ, పలచబారినప్పుడు పిండికలపడమూ! ఇందులో రెండు గంటలకాలం గడిపాను; విసుకుపుట్టింది. కడుపులో నా పొద్దుటినుంచీ, కాఫీతప్ప మరేమీ లేదు. ఆకలి చిచ్చు ముట్టుకుంది. ఇప్పటికి మూడుగంటలు కొట్టారు. ఒక్క కప్ 'టీ' అయినా తాగి వద్దామని మావీథిలో ఉన్న క్లబ్బుకు పోయినాను. టీ తాగాను. ఇంటికివచ్చి తిరిగి నాపనికి ప్రారంభించాను నీరుపోయడం—పిండి కలపడం సరిపోయింది! పెద్దగుమ్మడిపండంత ముద్దఅయింది పిండి! ఇకపోయి రాజేసి, పిండి మర్దిద్దామని తలచాను. కట్టెలు పొయిలో పేర్చాను—కిరసనాయిల్ సీసాలోనుంచి కుమ్మరించాను. ముట్టించాను. పెద్దమంట అయింది—ఒక్కనిమిషమే! ఆరిపోయింది ఊదమొదలెట్టాను. మండదు.తడికర్ర. ఊదాను—ఊదాను—పొగబారింది. ఇల్లంతా చుట్టుకుంది. నాముక్కులో, కన్నుల్లో, జొరబడ్డది. అప్పుడు నాకుకోపం రాలేదంటే యెవరైనా నమ్ముతారా? నవ్వుతారేమో! పొయిమీద—కర్రల మీద—మనూమీద—జొన్నరొట్టెమీద— నామీద—అన్నిటిమీదను— అందరిమీదను— విసుక్కున్నాను.


వెనక్కు తిరిగి చూచాను. అదుగో గడపలో నిలబడి నా చేష్టలన్నీ చూస్తూంది మారాణి.

ఇంతలో సిగరెట్టుమీద బుద్ధిపుట్టింది. గోడకు తగిలించి వున్న షర్టుజేబులోనుంచి 'సిజర్స్' తీశాను. అక్కడే నిలబడి,—గోడవైపుగానే—నిలబడి సిగరెట్ వెలిగిస్తున్నాను. అంతలోనే "ఇశ్శ్యశ్య—ఇశ్శ్యశ్య" అన్నట్టు వినబడ్డది. వెనక్కు తిరిగి చూచాను. అదుగో గడపలో నిలబడి నా చేష్టలన్నీ చూస్తూంది మారాణి! కుక్కపిల్ల పళ్లెంలో వున్న పిండి కతుకుతుంది. చూశాను—నోట్లో సిగరెట్—చేతిలో వెలిగించిన నిప్పుపుడక! నేను! తెల్లబోయినాను! ఈకుక్కపిల్ల లోని కెలాగొచ్చింది? ఈ మను ఆకాశంనుంచి లోనికిదూకిందా? ఏమీ తోచలేదు. క్లబ్బుకు పోయి తిరిగి యింటికి వచ్చినప్పుడు తలుపు మూయ మరచినాను కాబోలును!

మను లోనికివచ్చి కుక్కపిల్లను వెళ్లగొట్టింది! నామొగం చూచింది. నాబిక్కమొఖం నాపాట్లన్నీ చెప్పిందేమో! కాని, మను ఏమీ మాట్లాడకుండానే తిరిగినిమిషం నాముఖం పరకాయించి చూచింది. ఏమిగ్రహించిందో—నాకన్నులగుండా, నోటిగుండా, ముక్కులగుండా, నీరు కారుతుంది. కన్నులెర్రబడి, వుబ్బినవి. ఏమిగ్రహించిందో—గ్రహించింది.నవ్వింది!ఆనవ్వులోను జాలి—కోపం—దయా—ప్రేమా—ఆత్రం—అన్నీ కలిసినవి! "ఈలాపోకొట్టండి!" అని గోడదగ్గర కీటువేసింది అరనిమిషంలో పొయి రాజేసింది! చూడండి—ఆపొయిచిన్నబిడ్డ తన తల్లినెఱిగినట్లు—బాగామండింది. తొరలోనే అన్నం—పప్పు—పులుసు—వండింది. కంచం నాముందుకువచ్చింది ఆకలిచిచ్చు చల్లార్చ ప్రారంభించాను. మెల్లగా పొద్దుటనుండి—నేపడ్డపాట్లు అన్నీ చెప్పాను.

పళ్లెంలో అన్నంముగియగానే వేడివేడిగా ఒకరొట్టెవచ్చి పళ్లెంలోపడ్డది! అదే జొన్నరొట్టె! నేను పప్పు, పులుసుఅన్నం తినేలోపుగా పిండికలిపి, రొట్టెకాల్చింది. ఒకటి కాగానే యింకొకటి—దానివెంట యింకొకటి—అరడజను! కడుపు చల్లబడ్డది. పడ్డప్రయాసంతా ఫలించింది! చిరకాలంనుంచి వున్న యీకోర్కె యీనాడీలాగయీడేరింది!మనసు నిమ్మళించింది. నేను భోజనముచేస్తూవున్నంతసేపునూ మను— పెంకిమను—నన్ను చూసి—నాప్రజ్ఞకు సంతోషిస్తూ—నవ్వుతూనే—ఉన్నది. నవ్వనీండి. నవ్వితేనాకేమి? ఎవరు నవ్వితేమాత్రం నాకేమి? నా జొన్నరొట్టె [నాకు దొరికింది.